క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక


విద్యాసాగర్‌రెడ్డి, అధ్యక్షుడు

హన్మకొండ: హనుమకొండలోని ఆదర్శ కాలనీ అభివృద్ధి కమిటీని ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తూడి విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పరికిపండ్ల వేణు, కోశాధికారిగా తౌటం నరసింహ స్వామి, సహాయ కోశాధికారిగా రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పాశం సంజీవరెడ్డి, కర్రె తిరుపతిరెడ్డి, ఎం.స్వప్న, కార్యదర్శిగా పున్నం శ్రీను, మహిళా కార్యదర్శిగా ఎం.కరుణ, సాంస్కృతిక కార్యదర్శిగా పైడిపాల రమేష్, మహిళా సహాయ కార్యదర్శులుగా కె.రజిని, పి.రజిత, ఆడిటర్‌గా సురభి వినోద రావు, గౌరవ అధ్యక్షులుగా దొండపాటి వేణుగోపాల్ రెడ్డి, ఏనుగుల రామ్‌రెడ్డి, ముఖ్య సలహాదారులుగా ఇమ్మనేని సుందర్ రావు, కాసగాని కుమారస్వామి, తీగల చంద్రమౌళితోపాటు పదకొండు మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా సురభి వినోద్ రావు వ్యవహరించారు.

పద్మశాలీలు ఐక్యంగా ఉండాలి



కాశిబుగ్గ: పద్మశాలీలు ఐక్యంగా ఉండాలని పద్మశాలి జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్ సూచించారు. ఆదివారం శివనగర్ పద్మశాలీ కమ్యూనిటీ హాల్‌లో 35వ డివిజన్ నూతన పద్మశాలి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డం రవి, కార్యదర్శిగా సింగం శ్రీనివాస్, కోశాధికారిగా వడ్డపల్లి సతీష్, ఉపాధ్యక్షుడిగా మాచర్ల కిషన్, సహాయ కార్యదర్శిగా కుడికాల మనోహర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పద్మశాలి జిల్లా కో ఆర్డినేటర్ వద్నాల నరేందర్, పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్, అర్బన్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, బాసాని శ్రీనివాస్, బుధారపు భాస్కర్, శ్యాం, మెరుగు అశోక్, సోమయ్య, రమేష్, రాజమల్లు, శ్రీరామ్ రాజేష్, సింగం కుమార్ పాల్గొన్నారు.

కేయూ పాలకమండలిని రద్దుచేయాలి

కేయూ క్యాంపస్: ఇటీవల నియమించిన కాకతీయ యూనివర్సిటీ నూతన పాలకమండలి సభ్యుల నియామకానికి సంబంధించిన జీఓను రద్దుచేయాలని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జువాలజీ విభాగం రిటైర్డ్ అధ్యాపకురాలు డాక్టర్ వినితారెడ్డి కోరారు. ఈమేరకు ఆదివారం హనుమకొండలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. అలాగే ఇదే విషయంపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి కూడా ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా డాక్టర్ వినితా రెడ్డి మాట్లాడుతూ.. 2010లో 31మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల్లో అవకతవకలు జరిగాయని అప్పట్లో పలువురు కోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఈనేపథ్యంలో 2019 నవంబర్‌లో నిర్వహించిన కేయూ పాలకమండలి సమావేశంలో 2010లో నియామకమైన వివిధ విభాగాల అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాన్ని ఆమోదించలేదన్నారు. కాగా, 31మందిలోని ఇద్దరిని ఇప్పుడు కేయూ పాలకమండలిలోకి తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వారిద్దరిని కమిటీ నుంచి తొలగించాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

ఖిలా వరంగల్: ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం శరంగల్ శివనగర్‌లోని పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో బుధారపు భాస్కర్ అధ్యక్షతన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బత్తుల సత్యనారాయణ పదవీ విరమణ సన్మానోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ హాజరై సత్యనారాయణ, సంధ్యారాణి దంపతులను సన్మానించారు. ఈ సమావేశంలో అడెపు శ్యాం, గడ్డం రవి, మెరుగు అశోక్, బాసాని శ్రీనివాస్, శ్రీరామ్ రాజేష్, శ్రీరామ్ రాజేష్, రాజ్ కుమార్, సాంబయ్య, రామారావు, బండి రమేష్, మనోహర్, వడ్డెపల్లి సతీష్, కిషన్, రమేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ఖిలా వరంగల్: వరంగల్ 33, 34వ డివిజన్ల పెరకవాడ, శివనగర్‌లో ఆదివారం మాజీ కార్పొరేటర్ దిడ్డి నాగరాజు పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినవారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. పదిమంది బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5వేల చొప్పున అందజేసి అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఆయన వెంట అవినాష్, అనిల్, మోహిని ఘాటియా. ప్రవీణ్, కుమారీ, శివ తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం


కాజీపేట అర్బన్: న్యూశాయంపేటలో..


హసన్‌పర్తి: పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు


కాజీపేట అర్బన్: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

కాజీపేట అర్బన్: కాజీపేట మండలం న్యూశాయంపేటలో ఆదివారం ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద కుమార్‌మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. కేక్‌ను కట్ చేసి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని, మంద కృష్ణమాదిగ జన్మదినాన్ని తన స్వగ్రామం న్యూశాయంపేటలో జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఎమ్మార్పీఎస్ కేవలం మాదిగలకే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలను అక్కున చేర్చుకుని పరిష్కరించేందుకు ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జన్ను దినేష్‌మాదిగ, మంద రాజు, శివ, సుకుమార్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ, మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను కాజీపేట చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు చౌరస్తాలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బండారి సురేందర్‌మాదిగ, కుమ్మరి రాజయ్య, తిప్పారపు మల్లేష్, మంద కుమార్‌స్వామి, శ్రీనివాస్, మహేష్, స్వరాజ్, క్రాంతి, రాజు, వెంకటస్వామి, కిరణ్ పాల్గొన్నారు.

హసన్‌పర్తి: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హసన్‌పర్తి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాకు ఆవిష్కరించారు. ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజారపు భిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు వేల్పుల సూరన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణకు నిరంతర పోరాటం చేస్తోందన్నారు. కార్యక్రమంలో జాతీయ నాయకులు నాయకులు పుట్ట రవిమాదిగ, పవన్, మేకల రమేష్, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, నందిపాక అరవింద్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

గాండ్ల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి

- ఎంపీ కడియం కావ్య


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కావ్య

హన్మకొండ: గాండ్ల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో అఖిల గాండ్ల తెలికుల రాష్ట్ర మహిళా కమిటీ ప్రథమ వార్షికోత్సవం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా ప్రతినిధులు తరలివచ్చిన ఈ సమావేశాన్ని ఎంపీ కావ్య ముఖ్యఅతిథిగా ప్రారంభించి, మాట్లాడారు. మహిళలకు ఎన్నో అవకాశాలున్నాయన్నారు. ఆకాశమే హద్దుగా ఎదగాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. సమష్టిగా ఉంటూ ముందుకు సాగాలని తెలిపారు. ఆపదలో ఉన్న తోటి మహిళలను సంఘం తరఫున ఆదుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అఖిల గాండ్ల తెలికుల మహిళ సంఘం రాష్ట్ర కమిటీ ఏడాదిపాటు చేసిన కార్యక్రమాల వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువత చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్పొరేటర్ నల్ల స్వరూపరాణి, అఖిల గాండ్ల తెలికుల మహిళా రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు బొల్లేపల్లి అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శి గుండ్ల సాహితీ, కార్యనిర్వాహక అధ్యక్షుడు పిల్లలమర్రి పుష్పలత, అఖిల గాండ్ల తెలికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతురు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కూతురు లక్ష్మణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు అమనగంటి శ్రీనివాస్, అధ్యాత్మికవేత్త అనంతలక్ష్మి, పిల్లలమర్రి రాము, బొల్లం శ్రీహరి, వీరసుందర్, అసోల్ల రాజేందర్, జక్కం ప్రసాద్, కన్నం రజయ్య, కోసరి సురేష్, జక్కం ఉమ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈనెల 8న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ శెంకేశి మల్లికార్జున్ తెలిపారు. జీ.ఆర్.గుట్ట, స్టేషన్ రోడ్, కృష్ణా కాలనీ, జేపీఎన్ రోడ్, వరంగల్ చౌరస్తా, బీట్ బజార్, నిజాంపుర, రామొల్లవాడ, గిర్మాజీపేట ప్రాంతాల్లో ఉదయం 9నుంచి 11గంటల వరకు, వసంతపూర్, దూపకుంట, ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, పాపయ్యపేట చమన్, జ్యోతి కాలనీ, మట్వాడ ప్రాంతాల్లో ఉదయం 8.30నుంచి 11.30వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

కారు ఢీ.. మహిళకు తీవ్రగాయాలు


చికిత్స చేస్తున్న 108 సిబ్బంది

కాజీపేట అర్బన్: రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తున్న మహిళను కారు ఢీ కొట్టింది. స్థానికులు, 108 అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. రాంపూర్‌లోని సాక్షి దినపత్రిక కార్యాలయంలో పని చేస్తున్న జ్యోతి ఆదివారం సాయంత్రం పని ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు రోడ్డు వెంటనడుస్తుంది. ఈక్రమంలో అటుగా వస్తున్న ఓ కారు జ్యోతిని ఢీ కొట్టింది. దీంతో తీవ్రగాయాలపాలైన జ్యోతి రోడ్డుపక్కన పడిపోయింది. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందజేశారు. కాజీపేట అంబులెన్స్ హుటాహుటిన చేరుకుని గాయాలపాలైన జ్యోతికి ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. సకాలంలో స్పందించి జ్యోతిని ఆస్పత్రికి తరలించడంలో చొరవచూపిన 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శివకుమార్, పైలట్ కుమారస్వామిలకు జ్యోతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కేయూ ఎంప్లాయీస్ కాలనీ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సొసైటీ సభ్యులు

హన్మకొండ: కేయూ ఎంప్లాయీస్ కాలనీని అభివృద్ధిలో ముందుంచుతానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని కేయూ ఎంప్లాయీస్ కాలనీని ఆయన సందర్శించారు. కాలనీలోని తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ ఎంప్లాయీస్ హౌజింగ్ సొసైటీ కార్యాలయంలో కాలనీవాసుల సమావేశం జరిగింది. కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు సమస్యలు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తన విజయానికి ఎంప్లాయీస్ ఎంతగానో కృషి చేశారని.. కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ఏజెన్సీతో సర్వే చేపించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నాయినిని హౌజింగ్ సొసైటీ సభ్యులు శాలువా కప్పి, జ్ఞాపిక అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వరంగల్ మహానగర పాలక సంస్థ ఏఈ శ్రీకాంత్, కేయూ ఎంప్లాయీస్ హౌజింగ్ సొసైటీ ప్రొఫెసర్ కె.సాయిలు, ఉపాధ్యక్షులు ఎం.బాస్కర్, పి.లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పి.కొండల్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలు జి.రాజసుదాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కోశాధికారి నారాయణ, సలహాదారులు జగన్‌మోహన్ రావు, సుందర్, సభ్యులు రాజన్న, చంద్రమౌళి, ధన్‌రాజ్, రాజు, సతీశ్‌బాబు, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో యువత పాత్రకీలకం


పూర్వ విద్యార్థులు

హసన్‌పర్తి: సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు రాంనర్సింహాచార్యులు అన్నారు. హసన్‌పర్తిలోని జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థుల(1990–91 ఎస్సెస్సీ బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాంనర్సింహాచార్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యావిధానం విద్యార్థి జీవితాలతో చెలగాటం ఆడే స్థితికి చేరిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత స్మృతులను నెమరేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోసకారిపై చర్యలు తీసుకోవాలి


విలేకరులతో మాట్లాడుతున్న లక్ష్మి

హన్మకొండ: తనను మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా సంగెం మండలం కాపులకనపర్తి మాజీ సర్పంచ్ తోటకూరి లక్ష్మి కోరారు. ఆదివారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మి మాట్లాడుతూ.. 2015 నుంచి 2019 వరకు తాను కాపులకనపర్తి సర్పంచ్‌గా పని చేసినట్లు చెప్పారు. మొదటి భార్య చనిపోయిన తర్వాత తన భర్త చక్రపాణి అప్పటికే ఆయనకు ఇద్దరు కుమారులున్నప్పటికీ తనను వివాహం చేసుకున్నాడని, 25 సంవత్సరాల పాటు తమ దాంపత్య జీవితం కొనసాగిందని తెలిపారు. ఈ క్రమంలో 2018 జూన్ 10న భర్త చనిపోయాడన్నారు. అప్పటికే తనకు కూతురు జన్మించిందన్నారు. భర్త చనిపోయాక మొదటి భార్య కుమారులతో ఇబ్బందులు మొదలయ్యాయని తెలిపారు. ఆస్తిలో వాటా లేదని తనను మొదటి భార్య కుమారుడు ఇంటి నుంచి వెళ్లగొట్టగా హనుమకొండకు వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నట్లు చెప్పింది. ఈ క్రమంలో తనకు ఆస్తిలో రావాల్సిన వాటా కోసం వరంగల్ కరీమాబాద్‌కు చెందిన సుభాష్ అనే వ్యక్తిని సంప్రదించగా తనకు ఖర్చులగాను రూ.2 లక్షలు ఇస్తే ఆస్తిలో వాటా ఇప్పిస్తానని చెప్పగా రూ.2లక్షలు ఇచ్చానని, మరోసారి రూ.4.50లక్షలు, ఆరు తులాల బంగారం, 6తులాల వెండి ఇవ్వాలని డిమాండ్ చేసి తీసుకున్నాడని వివరించారు. అయినా తనకు రావాల్సిన వాటా ఇప్పించకుండా ఎవరితోనైనా చెబితే తనతోపాటు కూతురిని చంపుతానని బెదిరించాడని, నిత్యం భయాందోళనకు గురి చేస్తున్నాడని చెప్పింది. సుభాష్ భార్య అతని కొడుకు తాను అద్దెకు ఉంటున్న ఇంటికి వచ్చి తనపై దాడి చేశారని వివరించింది. పోలీసు యంత్రాంగం, అధికారులు తనకు రావాల్సిన ఆస్తిలో రావాల్సిన వాటాతోపాటు సుభాష్ తీసుకున్న డబ్బులు, బంగారం, వెండి ఇప్పించాలని, తనకు, తన కూతురుకు రక్షణ కల్పించాలని కోరుతోంది.

కాలువిరిచిన జారుడు బల్ల..!

- ఏకశిల చిల్డ్రన్స్ పార్కులో మహిళకు తీవ్రగాయాలు
- ఆస్పత్రికి తరలింపు


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ

ఖిలా వరంగల్: మధ్యకోటలోని ఏకశిల చిల్డ్రన్ పార్కులో నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో పర్యాటకులకు ఇబ్బందులు తప్పడంలేదు. ఆహ్లాదం కోసం పార్కుకు వస్తే ప్రమాదాల బారిన పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వాపోతున్నారు. ఈక్రమంలో ఆదివారం సాయంత్రం పార్కులోని జారుడు బల్ల వద్ద ఓ మహిళ కాలు విరిగింది. జారుడు బల్ల కింద ఇసుక లేకపోవడంతో కాలు విరిగిందని బాధితులు ఆవేదన వెలిబుచ్చారు. శివనగర్‌కు చెందిన మహిమూషా, భర్త, ఇద్దరు పిల్లలతో ఆదివారం సాయంత్రం మధ్యకోట ఏకశిల పార్కుకు చేరుకున్నారు. చిన్నారులు ఆడుకునే క్రమంలో జారుడు బల్ల ఎక్కించారు. పిల్లలకు ఎలా ఆడుకోవాలో చెప్పే క్రమంలో మహిమూషా కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన భర్త తన భార్యను ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతోంది. ఇదిలా ఉండగా.. ప్రమాదానికి కారణమైన పార్కు నిర్వాహకుడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయం

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



మాట్లాడుతున్న టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

కాశీబుగ్గ సెంటర్: విద్యారంగ పరిరక్షణ కోసం కృతనిశ్చయంతో పని చేయడం ఉపాధ్యాయుల ధ్యేయం కావాలని, సమస్య ఎవరిదైనా సంఘటితంగా పోరాటం చేయడంతోనే ఉపాధ్యాయులు అనేక హక్కులు, బెనిఫిట్స్ అనుభవిస్తున్నారని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం టీఎస్ యూటీఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం హనుమకొండలోని యూనియన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఇరవై వేల పైచిలుకు పదోన్నతులు సాధించడంలో టీఎస్‌యూటీఎఫ్ పాత్ర కీలకమన్నారు. రాష్ట్ర కార్యదర్శి కె.సోమశేఖర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలు, సరెండర్, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ తదితర బిల్లులన్నింటిని వెంటనే మంజూరు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుజన్ ప్రసాద రావు, ఉపాధ్యక్షులు మేకరి దామోదర్, అన్నాదేవి, కోశాధికారి, ఎస్‌ఏ రవూఫ్, కార్యదర్శులు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే పోటీలు


పోటీల్లో పాల్గొన్న చిన్నారులతో అకాడమీ డైరెక్టర్ మంజుల

హన్మకొండ చౌరస్తా: చిన్నారుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీలు ఉపకరిస్తాయని సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల అన్నారు. అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లోని నేరేళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో 11వ డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. సేవ్ గర్ల్ చైల్డ్‌ అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో 70మందికి పైగా చిన్నారులు పాల్గొని చిత్రాలను గీశారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల్లో ఆసక్తిని గుర్తించి ఆయా రంగంలో ప్రోత్సహించాలని అన్నారు. ఆడపిల్లలను ఇలానే పెంచాలని కాకుండా మగ పిల్లలను ఎలా పెంచకూడదో కూడా తెలుసుకోవాలని సూచించారు. అనంతరం డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులకు సర్టిఫికెట్లను అందజేశారు. రజనీకాంత్, ప్రసూన పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి

ఖిలా వరంగల్: రోడ్డు పక్కన పడి ఉన్న ఓ గుర్తు తెలియని వృద్ధుడు ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ నగరంలోని మిల్స్‌కాలనీ ఏరియాలో నర్సంపేట రోడ్డు పక్కన ఓ గుర్తు తెలియని వృద్ధుడు పడిఉండగా.. పీహెచ్‌సీ వర్కర్ వెల్పుకొండ మధుకర్ ఈనెల 4వ తేదీన మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాడు. పోలీసులు సదరు వృద్ధుడిని వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈక్రమంలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

శాకంబరీగా శ్రీలలితాదేవి



ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీలలితాదేవి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం ఆలయ ప్రధాన పూజారి వెంకటేశ్వర చారి ఆధ్వర్యంలో శ్రీలలితాదేవి అమ్మవారిని కూరగాయాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున చేరుకుని శ్రీలలితాదేవి అమ్మవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంరాజేష్, అడెపు శ్యాంసుందర్, రావికంటి ఆశోక్, యాదిగిరి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

20న శ్రీవైష్ణవ సేవా సంఘం రజతోత్సవం

ఖిలా వరంగల్: జూలై 20న హైదరాబాద్‌లో జరిగే శ్రీవైష్ణవ సేవా సంఘం తెలంగాణ రజతోత్సవాలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరాచార్యులు పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం వరంగల్ ఫోర్ట్‌రోడ్డు శివనగర్‌లోని శ్రీవైష్ణవ సేవా సంఘం భవనంలో జిల్లా అధ్యక్షుడు వెలగలేటి సేనాచార్యుల అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రజతోత్సవ వేదికగా అర్చకులు, నిరుపేద, మధ్య తరగతి శ్రీవైష్ణవ బంధువుల సమస్యలపై చర్చించి, పరిష్కారం దిశగా పలు తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో బీఎన్ చారీ, బుచ్చమాచారీ, తిరువరంగం ప్రభాకర్, ఏపీఎల్ఎన్ చారీ, రంగాచార్యులు, డింగరి శ్రీకాంత్, శేషాచారి, గోవర్ధన్, శ్రీనివాస చారీ, మధు పాల్గొన్నారు.

జెండా ఫౌండేషన్ చేయూత



హసన్‌పర్తి: అనారోగ్యానికి గురై నడవలేని స్థితిలో ఉన్న యువకుడికి జెండా ఫౌండేషన్ చేయూతనందించింది. హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన కుంబార్కర్ శివాజీ కొంతకాలంగా అనారోగ్యానికి గురై నడవ లేనిస్థితిలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న జెండా ఫౌండేషన్.. శివాజీకి ఆదివారం వాకర్‌ను అందజేసింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ రమేష్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి తమ సంస్థ అండగా ఉంటుందని తెలిపారు. కార్యకమంలో 66వ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మారం తిరుపతి, స్థానికులు దాసరి రాజు, పెద్దమ్మ నాగరాజు, సుమన్, సాయికిరణ్, సత్తు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీరన్నకు తొలి బోనం



వరంగల్: ఆషాఢ మాసం ప్రారంభమైంది. బీరన్నకు తొలి బోనాన్ని ఆదివారం గొల్ల కురుమలు సమర్పించారు. వరంగల్ ఆరెపల్లి గ్రామంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డోలు వాయిద్యాల నడమ బోనాన్ని నెత్తిన ఎత్తుకుని బీరన్న గుడి చేరారు. దేవుడికి నైవేద్యంగా పరవన్నాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఏడాదిపాటు చల్లగా చూడాలని వేడుకున్నారు.

శివశక్తి వినాయక ప్రతిష్ఠాపనోత్సం

ఖిలా వరంగల్: ఆగస్టు 26న జరిగే శివశక్తి వినాయక ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తామని మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్ యాదవ్ అన్నారు. ఈమేరకు ఆదివారం వరంగల్ ఫోర్ట్ రోడ్డు పెట్రోల్ బంక్ జంక్షన్‌లో ఉత్సవ కమిటీ ప్రతినిధి చెన్నూరి దేవేందర్, అచ్చ వినోద్‌కుమార్ అధ్యక్షతన శివ శక్తి వినాయక ప్రతిష్ఠాపన కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా దామోదర్‌యాదవ్ హాజరై మాట్లాడారు. ఆగస్టు 26 నుంచి 28వ తేదీ వరకు శ్రీగణపతి శివలింగం, నందీశ్వర సహిత పార్వతీ దేవీ విగ్రహాల పునఃప్రతిష్ఠాపన జరగనుందని, ప్రతిష్ఠాపనకు ప్రతి ఒక్కరూ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. నాగవెల్లి, చక్రధర్, సదానందం, భరత్, నర్సింహస్వామి, రాంమోహన్, తాళ్లపెల్లి రమేష్, నాగరాజు, నవీన్, చేరాలు, సురేష్, టింకు, సుమన్, రంజిత్ పాల్గొన్నారు.